




# కరపత్రం

SINCE 2014

బుధవారం ఏప్రిల్ 15, 2026 సంపుటి : 2 సంచిక : 184 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4


### వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో

## మహిళా రిజర్వేషన్లు

» చట్టసభల్లో వారి ఉనికి చాటేందుకు అవకాశం

» దేశ మహిళలకు లేఖలో ప్రధాని మోడీ వెల్లడి



న్యూఢిల్లీ,ఏప్రిల్14 :
రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలవుతాయని, దీంతో మన రాజ్యాంగం మరింత బలోపేతం అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈ మేరకు ఆయన దేశ మహిళలకు ఓ లేఖ రాసి దాన్ని 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. ప్రస్తుతం పలు రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారు. అదేవిధంగా చట్ట సభల్లోనూ వారి ఉనికిని చాటేందుకే ఈ రిజర్వేషన్ల పక్రియ మొదలుపెట్టాం. పార్లమెంట్‌లో ఏప్రిల్ 16 నుంచి జరగనున్న మూడు రోజుల సమావేశాల్లో 'నారీ శక్తి వందనం అధినియమ్' బిల్లులో సవరణలు ప్రవేశపెడతాం. దీనిపై ఏమాత్రం ఆలస్యం జరిగినా అది భారతదేశ మహిళలకు అన్యాయం చేసినట్టే. 2029 లోక్‌సభ ఎన్నికల సమయానికి మహిళల రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని అంటూ దేశ మహిళలకు రాసిన లేఖలో మోదీ పేర్కొన్నారు. భారతదేశ కుమార్తెలు వారి హక్కుల కోసం జీవితాంతం వేచి చూడటం సబబు కాదు. చట్టసభల్లో వారి గొంతుకను గట్టిగా వినిపించే సమయం వచ్చింది. దీంతో ప్రజాస్వామ్యం కూడా దృఢంగా మారనుంది. జరగబోయే పార్లమెంట్ సమావేశానికి, రాజ్యాంగ సవరణ ఆమోదం కోసం, దేశం నలుమూలలా ఉన్న కోట్లాది మంది మహిళల ఆశీస్సులు కోరుకుంటున్నాను. మీరంతా మీ స్థానిక ఎంపీలకు లేఖ రాసి పార్లమెంట్ సభల్లో పాల్గొనాలని వారిని కోరండి' అని మోదీ ఆ లేఖలో రాసుకొచ్చారు. 2023 పార్లమెంటు సమావేశాల్లో నారీ శక్తి వందనం అధినియమ్' రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టారు. చట్ట సభల్లో మహిళల రిజర్వేషన్లకు సంబంధించిన ఈ బిల్లులో సవరణలు జరుగుతున్నాయి. లోక్‌సభలో 1/3 వంతు సీట్లను మహిళలకు కేటాయించాలని నిర్ణయించారు. అంటే మొత్తం 816 లోక్‌సభ స్థానాల్లో మహిళలకు దాదాపు 273 సీట్లను కేటాయించేలా చట్టంలో సవరణలు చేయనున్నారు.

## దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు

- బలమైన దేశంగా ఎదగడానికి బాబా సాహెబ్ కృషి
- తెలంగాణలో దళితులు అభ్యున్నతికి పెద్దపీట
- దళితబిడ్డలు ఉన్నత పదవుల్లో ఉంటే ఓర్వలేకపోతున్నారు
- ప్రస్తుత డీలిమిటేషన్‌తో తెలంగాణకు తీరని అన్యాయం
- అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్14 :
దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లలాంటి వారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.స్వాతంత్య్ర పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేడ్కర్ పాత్ర అంతే ఉందన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. ఆ ఇదకదరు మహానుభావులు దేశానికి రెండు కళ్లలాంటి వారని అన్నారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారు. బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేడ్కర్ కృషి చేశారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అలాగే తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని సీఎం తెలిపారు. గత ప్రభుత్వ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇచ్చామ న్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారంటూ విమర్శించారు. గతంలో భట్టి విక్రమార్కకు సీఎల్పీ నేత హోదాను తొలగించేలా కుట్రలు జరిగాయని సీఎం రేవంత్ ఆరోపించారు. ఎస్సీ నాయకుడు స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా ఉండకూడదా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎనాడైనా డైట్ ఛార్జీలు పెంచారా అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కడితే ఓర్వలేక పోతున్నారంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్తు మారుతుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక 67వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామన్నారు. 67వేల ఉద్యోగాల్లో 87శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే వచ్చాయని వెల్లడించారు. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం వ్యాఖ్యానించారు. ఆనాడు చేసిన అప్పులు చెల్లిస్తూ.. తప్పులు సరిదిద్దుతూ పాలన కొనసాగిస్తున్నామని వివరించారు. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. 50 శాతం జనాభా ఆధారంగా.. మరో 50 శాతం జీఎస్‌డీపీ ఆధారంగా హైబ్రిడ్ మోడల్‌లో డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం లభించిందని.. కానీ లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేడ్కర్ మార్గదర్శనం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.
పేదలకు నాణ్యమైన విద్య కోసం గతంలో లేని విధంగా చర్యలు చేపట్టాం. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్ మారుతుంది. తెలంగాణ ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నాం. గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నాం. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందింది. ఈ బిల్లును లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయి. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. దక్షిణాదిన కుటుంబ నియంత్రణ వల్ల జనాభా తగ్గి సీట్లు కోల్పోయే పరిస్థితి. కేంద్రం ఆదేశాలు పాటించి జనాభా నియంత్రణ పాటిస్తే నష్టం చేస్తున్నారు. తెలంగాణకు తీరని నష్టంపై అభ్యంతరం లేవనెత్తాం అని సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.



## పదేళ్ల దుర్మార్గ పాలనలో లక్షల దోపిడీ

» కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పి తీరాలి

» కెటిఆర్ పాదయాత్రలు చేసినా ప్రజలు నమ్మరు

» కాంగ్రెస్ కమిటీ బాధ్యత స్వీకారంలో పిసిసి చీఫ్

ఖమ్మం,ఏప్రిల్14
పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దుర్మార్గమైన పరిపాలన చేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటున్నారని.. ఆయన పాదయాత్ర కాదని.. ఏం చేసినా రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌ని క్షమించరని హెచ్చరించారు.

2 లో

## భారత ప్రజాస్వామ్య పటిష్టతకు అంబేడ్కర్ కృషి

» ఆయన రాజ్యాంగంతో ఐక్యంగా దేశం అభివృద్ధి

» జయంతి వేడుకల్లో మాజీమంత్రి హరీష్ రావు



2 లో

సిద్దిపేట,ఏప్రిల్14 :
ప్రపంచంలోనే భారత్ అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా ఉందంటే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి వల్లేనని ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు ముక్కలవుతున్నాయని, అంతర్గత యుద్ధాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. భారతదేశంలో 28 రాష్ట్రాలు ఉన్నా దేశం ఒక్కటిగా వర్ధిల్లుతుందన్నారు. అందుకు అంబేడ్కర్ రచించిన రాజ్యాంగమే కారణమన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా సిద్దిపేట రూరల్ మండలం తడకపల్లిలో బాబాసాహెబ్ విగ్రహాన్ని హరీశ్ రావు ఆవిష్కరించారు.



2లో..

## దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్

- రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రజాప్రభుత్వం
- రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం
- అభివృద్దిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాలు
- విపక్షాల తీరుపై మండిపడ్డ భట్టి విక్రమార్క

ఖమ్మం,ఏప్రిల్14 :
దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు.

## అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ఘనత కెసిఆర్‌దే

» గురుకులాల్లో రణ మృదంగం మోగుతోంది

» అంబేడ్కర్ జయంతి వేడుకల్లో బిఆర్ఎస్ నేత కెటిఆర్



2లో..

హైదరాబాద్,ఏప్రిల్14 :
బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహానికి సంకెళ్లు వేసి బందీ చేసిందని ఆరోపించారు. ఈసారి బందీ చేస్తే సంకెళ్లు బద్దలు కొడతామని పిలుపు ఇచ్చిన వెంటనే విగ్రహాన్ని ఓపెన్ చేశారని వ్యాఖ్యానించారు. అంబేడ్కర్ తత్వం 'బోధించు, సమీకరించు, పోరాడు'తోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ పేర్కొన్నారు. గురుకులాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.



## న్యాయవాదిపై సీపీకి మంగ్లీ ఫిర్యాదు

హైదరాబాద్:
నగర పోలీసు కమిషనర్ సజ్జనార్‌ను సింగర్ మంగ్లీ కలిశారు. న్యాయవాది సుబ్బరావుపై ఫిర్యాదు చేశారు. తనపై దుష్రచారం చేస్తూ కించపరుస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సుబ్బారావుపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీని కోరారు.

## ప్రజలను బంట్రోతుగా చూస్తున్నారా?

» లక్ష్మణ్ వలసపోయరాని విమర్శలా

» ఇందిర,రాహుల్, ప్రియాంక ఎక్కడ పోయారు

» ఉత్తరాది, దక్షిణాది అంటూ విభేదాలు సృష్టిస్తారా

» రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి



2లో..

న్యూఢిల్లీ,ఏప్రిల్14
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి బంట్రోతు పోస్ట్ దొరకదని అంటున్నారని.. ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా అని ఆగ్రహించారు. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభజన తీసుకొచ్చే విధంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి తప్పుడు మాటలు మాట్లాడొద్దని, వాస్తవాలు మాట్లాడాలని సూచించారు.

## సమ్మె యోచన విరమించండి

- మా తలుపులు తెరిచే ఉన్నాయి
- ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం వినతి



2 లో

హైదరాబాద్,ఏప్రిల్14 :
ఆర్టీసీ పరిరక్షణ - ప్రజల ప్రయోజనాల దృష్ట్యా సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులకు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..

కరపత్రం
తెలుగు దిన పత్రిక
బుధవారం ఏప్రిల్ 15, 2026

# అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ఘనత కెసిఆర్‌దే

మొదటి పేజీ తరువాయి

గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేడ్కర్‌ను రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకుంటోంది తప్ప.. ఎన్నడూ నిజమైన గౌరవం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం అంబేడ్కర్‌కు భారతరత్న ఇవ్వలేదన్నారు. అంబేడ్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయకుండా ఆయనను అగౌరవపరుస్తున్నారని ఆరోపించారు. దళిత బంధు లాంటి పథకాలను తీసుకొచ్చిన కలేజా ఉన్న నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో అవకాశాలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని మాజీ మంత్రి విమర్శించారు. లక్షన్నర కోట్ల కాంట్రాక్టుల్లో 72 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మూసి కాంట్రాక్టు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తారా అని నిలదీశారు. కాంగ్రెస్ మోసాలను రాష్ట్రంలోని ప్రతి దళిత, బీసీ, మైనార్టీ కుటుంబాలకు చేర్చి పోరాడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 20న జగిత్యాలలో జరిగే బహిరంగ సభకు కేసీఆర్ హాజరవుతాని ప్రకటించారు. కాంగ్రెస్ డిక్లరేషన్‌పై బహిరంగ సభలు నిర్వహించేలా ఎ÷-లాన్ చేసుకోవాలని సూచించారు. పార్లమెంట్ భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలని బీజేపీని డిమాండ్ చేశామని.. అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని కేటీఆర్ తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ వాళ్లకు ఏ మాత్రం గౌరవం ఉన్నా స్పందించే వారన్నారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే అని.. అంబేడ్కర్ అంటే గిట్టని వారే అని విమర్శించారు. అంబేడ్కర్‌ను కొందరి వాడుగా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని.. మహాత్మా గాంధీ లాగే అంబేడ్కర్ అందరి వాడని స్పష్టం చేశారు. 'జై భీమ్, జై కేసీఆర్, జై తెలంగాణ' నినాదాలతో ముందుకు సాగుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# భారత ప్రజాస్వామ్య పటిష్టతకు అంబేడ్కర్ కృషి

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా అంబేడ్కర్ కొందరివాడు కాదని.. అందరి వాడని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ..'చాలా దేశాలు విడిపోతున్నాయి. అంతర్యుద్ధాలతో సతమతమవుతున్నాయి. స్వాతంత్య్రం వచ్చి ఇన్నేళ్లయినా దేశం ఒక్కటిగానే ఉంది. అందుకు అంబేడ్కర్ మహానుభావుడే కారణం. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలకు ఓటు హక్కు రావడానికి చాలా దశాబ్దాలు పట్టింది. కానీ, మన రాజ్యాంగంలో మహిళలు, పురుషులు, కోటీశ్వరులు, పేదవారనే తేడా లేకుండా అంబేడ్కర్ అందరికీ ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్య స్ఫూర్తికి నాంది పలికారని గుర్తు చేశారు. ఆయన చాలా పేద కుటుంబంలో జన్మించారు. యువత బాబాసాహెబ్‌ను చూసి స్ఫూర్తి పొందాలి. అణగారిన వర్గాల కోసం ఆయన కృషి చేశారు. దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు పథకాన్ని మాజీ సీఎం కేసీఆర్ తెచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ డిక్లరేషన్ పెట్టి రెండున్నర ఏళ్లయినా ఒక్క హామీ అమలు చేయలేదు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వక మధ్యలోనే చదువులు ఆగిపోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్‌ను డమ్మీ చేశారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అంబేడ్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ఆగిపోయింది. సెక్రటేరియట్‌కి అంబేడ్కర్ పేరు పెట్టాం. దేశంలో ఏ రాష్ట్రం అలా చేయలేదు. అంబేడ్కర్ ఆలోచనతోనే తెలంగాణ వచ్చింది. 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని కేసీఆర్ పెట్టారని రేవంత్ రెడ్డి ఆ విగ్రహానికి కనీసం పూలమాల కూడా వేయడం లేదని అన్నారు.

# సమ్మె యోచన విరమించండి

మొదటి పేజీ తరువాయి

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకుందామని సంస్థ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.సమస్యలు చెప్పుకోవడానికి తమ తలుపులు తెరిచే ఉన్నాయి.. ఎవరైనా వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చునని ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాల అంశాలు ప్రభుత్వ పరిధిలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్టీసీ విలీనానికి సంబంధించి ఏర్పాటు చేసిన కమిటీ పని చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. తమ డిమాండ్ల నెరవేరని పక్షంలో ఏప్రిల్ 22వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ సోమవారం ప్రకటించింది. 21వ తేదీ అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు నిలిపి వేస్తామని స్పష్టం చేసింది. 22వ తేదీ తెల్లవారుజాము నుంచి సమ్మెలోకి వెళ్తామని పేర్కొంది. సోమవారం ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని కార్మిక శాఖ కార్యాలయంలో ఆ శాఖ ఉన్నతాధికారులతో ఆర్టీసీ జేఏసీ నేతలు సమావేశమయ్యారు. అనంతరం ఆర్టీసీ జేఏసీ నేతలు మాట్లాడుతూ.. ఈ సమావేశంలో పాల్గొనేందుకు ఆర్టీసీ సంస్థ నుంచి అధికారులు రాలేదని స్పష్టం చేశారు. అయితే ఆర్టీసీ యాజమాన్యం నుంచి లేఖ మాత్రం వచ్చిందన్నారు. కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిధిలో ఉన్నాయని ఈ సందర్భంగా యాజమాన్యం స్పష్టం చేసిందని చెప్పారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాలకు ఎన్నికలు సహా మరో 30 డిమాండ్లతో సమ్మెకు వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం పైవిధంగా స్పందించారు.

# పదేళ్ల దుర్మార్గ పాలనలో లక్షల దోపిడీ

మొదటి పేజీ తరువాయి

కేసీఆర్.. అప్పులు చేసి ఫాంహౌస్‌లో పడుకున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ పాదయాత్రకు ముందు మీ చెల్లి కవిత అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఈ మేరకు మాజీ మంత్రి కేటీఆర్‌పై మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్ల కేసీఆర్ హయాంలో ఏం చేశారని.. ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క లెక్కలతో సమాధానాలు అడుగుతుంటే కేసీఆర్ అండ్ కో సతమతమవు తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేత సంతోశ్‌రావు ఎలా సంతోషంగా ఉన్నారో.. మాజీ మంత్రి హరీశ్‌రావు ఆనందం ఏంటో మీ దోపిడీ ఎంతో.. మీ చెల్లెలు కవిత చెబుతోందని సెటైర్లు గుప్పించారు. పదేళ్లు దోపిడీకి అలవాటు పడి నేడు పదవులు కోల్పోయి ప్రజల ఆగ్రహానికి గురై నేడు విలవిలలాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ అండ్ కో పిచ్చిమాటలు మాట్లాడుతూ అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకారం కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా ఈ దేశంలో ప్రధాన పాత్ర పోషిస్తోందని చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లా.. కాంగ్రెస్‌కి ఎప్పుడూ అండగా నిలిచిందని ఉద్ఘాటించారు. బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న పీవీ నరసింహ రావు దేశ ప్రధాని అయ్యారని ప్రస్తావించారు. ఇది ఒక్క కాంగ్రెస్‌కే సాధ్యమని తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం కావాలని మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతో నేడు తెలంగాణలో అధికారంలోకి వచ్చామని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని సమూలంగా వారికి నచ్చినట్లుగా మార్చేందుకు మోదీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే.. కాంగ్రెస్ అడ్డుకుందని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాట ఫలితంగా కులగణన చేశారని ప్రస్తావించారు. కాంగ్రెస్‌లో సామాన్య కార్యకర్తలు కీలక పదవులు పొందారని అన్నారు. భట్టివిక్రమార్క చేసిన పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయిందని ఉద్ఘాటించారు. ఖమ్మం గడ్డపై నిలబడి చెబుతున్నా.. వచ్చే ఎన్నిక కాదని.. ఆ తర్వాత వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌దే విజయమని ధీమా వ్యక్తం చేశారు. చేతనైతే తమ విజయాన్ని అడ్డుకోవాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తాము నెరవేరుస్తున్నామని తెలిపారు. ఖమ్మం నుంచే కాంగ్రెస్ విజయం ప్రారంభమైందని చెప్పుకొచ్చారు. పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరినీ గుర్తిస్తామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్

మొదటి పేజీ తరువాయి

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా కాంగ్రెస్ కార్యాయలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. నేడు దేశాన్ని ఏలుతున్న బీజేపీ కూడా కాంగ్రెస్ తర్వాతే వచ్చిందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆగ్రహించారు.పేదలకు ఇళ్లు దక్కకూడదనే లక్ష్యంతో ప్రతిపక్షాల నేతలు దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బలోపేతానికి అందరం ఐక్యంగా కృషిచేద్దామని భట్టి విక్రమార్క సూచించారు. మహిళలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. కాంగ్రెస్‌పై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గత పదేళ్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ప్రాణాలు పణంగా పెట్టి పోరాడారని ప్రశంసించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేద్దామని సూచించారు. పార్టీకోసం కష్టపడిన వాళ్లకి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# ప్రజలను బంట్రోతుగా చూస్తున్నారా?

మొదటి పేజీ తరువాయి

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి వితండవాదలు పక్కన పెట్టాలని కిషన్ రెడ్డి హితవు పలికారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టీడీపీ అని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవంగా టీడీపీ పుట్టిందని ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఇద్దరు ఉపరాష్ట్రపతులుగా ఉన్నారని ప్రస్తావించారు. వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా పని చేశారని, తాను ఒక్కడినే మేధావిని అనుకుని అద్దాల మేడలో కూర్చుని సీఎం రేవంత్ రెడ్డి రాళ్లు వేయడం మంచిది కాదని హితవు పలికారు. ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. దేశం మొత్తం ఒకటి కాదా అని ప్రశ్నించారు. లక్ష్మణ్ వలస పోయారని రేవంత్ రెడ్డి అంటున్నారని.. మరి ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఎక్కడి నుంచి పోటీ చేశారని కిషన్ రెడ్డి నిలదీశారు. కాంగ్రెస్‌ను రాహుల్ గాంధీ బుద్ధితో నడిపిస్తే, రేవంత్ రెడ్డి డబ్బులతో నడిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌కి అధికారికంగా కోశాధికారిగా పని చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు. డీలిమిటేషన్‌తో ఎన్ని సీట్లు పెరుగుతాయనేది పార్లమెంట్ సమావేశాల్లో తెలుస్తోందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి హైబ్రిడ్, జీడీపీ పరంగా సీట్లు పెరగాలని అంటున్నారని, ప్రపంచలో ఇది ఎక్కడ లేదని అన్నారు. అలాంటప్పుడు అసెంబ్లీ సీట్లు ఆదిలాబాద్, ఖమ్మంలో తగ్గిస్తారా.. అని ప్రశ్నల వర్షం కురిపించారు.హైదరాబాద్‌లో మాత్రమే సీట్లు పెంచుతారా..అనేది రేవంత్ రెడ్డి చెప్పాలని నిలదీశారు. 70 శాతం రెవెన్యూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచే వస్తోందని తెలిపారు. దేశంలో రాహుల్ గాంధీ తర్వాత అంతటి మేధావి రేవంత్ రెడ్డినేనని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు.

# నాతవరంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు

**– స్పీకర్ అయ్యన్న, హోంమంత్రి అని నివాళి**

నాతవరంలో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, హోం మంత్రి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాతవరం, గొలుగొండ, కేడీ పేట ప్రాంతాల్లో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాలను నేతలు ప్రారంభించారు. పీఎం సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన పథకం కింద ఎస్సీ, ఎస్టీ సోలరైజేషన్ పక్రియను స్పీకర్, హోంమంత్రి ప్రారంభించారు. హోం మంత్రిగా ఎలా ఉండాలో అనిత నిరూపించారని, అసెంబ్లీలో కూడా ఆమె ప్రసంగాలు అందరికీ అర్థమయ్యేలా స్పష్టంగా ఉంటాయని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కొనియాడారు. అయ్యన్నపాత్రుడు తన రాజకీయ గురువని, ఆయన ప్రోత్సాహంతోనే తాను ఈ స్థాయికి చేరానని హోం మంత్రి వంగలపూడి అనిత భావోద్వేగ వ్యాఖ్యలు చేశారు. సభాపతి అయ్యన్నపాత్రుడు నేతృత్వంలో రాజధాని అమరావతి బిల్లుకు చట్టబద్ధత కల్పించడం చారిత్రాత్మకమని తెలిపారు. గత ప్రభుత్వంలో దుర్వినియోగమైన ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం.. దళితవాడల అభివృద్ధికి వినియోగిస్తోందని వెల్లడించారు. రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణాపై రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అమాయక గిరిజనులు ఈ ఊబిలో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. నేరగాళ్లు, రౌడీ మూకలపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని, ఎన్డీపీఎస్ చట్టాన్ని మరింత కఠినంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాబోయే ఆరు నెలల్లో నర్సీపట్నం నియోజకవర్గంలో గంజాయి రవాణా, రౌడీయిజాన్ని పూర్తిగా అణచివేస్తామని హోం మంత్రి అనిత హామీ ఇచ్చారు.

# రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేలా వైకాపా ఉన్మాదం

**– గత ఐదేళ్లు అరచాక పాలన సాగించిన ఘనలు**
**– ఇప్పుడేమో అభివృద్ధి మోకాలడ్డే యత్నాలు**
**– మీడియా సమావేశంలో మండిపడ్డ మంత్రి పార్థసారథి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదేళ్ల కాలం ప్రజాస్వామ్య చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోయిందని మంత్రి పార్థసారథి అన్నారు. అధికార మదంతో విర్రవీగిన వైసీపీ నేతలు, సామాన్యుల నుంచి ప్రతిపక్ష నేతల వరకు ఎవరినీ వదలకుండా వేధింపులకు గురిచేశారని రాజకీయ విశ్లేషకులు మండిపడుతున్నారని గుర్తు చేశారు. వైసీపీ సాగించిన ఈ 'ఉన్మాద రాజకీయాలు' చివరకు ఉగ్రవాదం కంటే ప్రమాదకరంగా మారాయని పౌర సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయి. అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ మంత్రి పార్థసారథి గత ప్రభుత్వంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంలో చట్టాన్ని గౌరవించాల్సిన ప్రజాప్రతినిధులే చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని అరాచకాలు సృష్టించారు. ప్రతిపక్షాలపై భౌతిక దాడులు చేయడం, అక్రమ కేసులు బనాయించడం ద్వారా వారి గొంతు నొక్కారు. శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించడంతో రాష్ట్రంలో అశాంతి రాజ్యమేలింది. ప్రజల ఆస్తులను కబ్జా చేయడం, ప్రకృతి వనరులను దోచుకోవడమే పనిగా పెట్టుకున్న వైసీపీ నేతలు, రాష్ట్రాన్ని అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారారని అన్నారు. జగన్ ఏం చెబితే అది చేస్తాం.. ఆత్మాహుతి దళంగా పనిచేస్తామంటున్నవారు నాయకులా..? లేక ఉగ్రవాదులా? అని మంత్రి పార్థసారథి మండిపడ్డారు. రాష్ట్ర వినాశనం కోరుకుంటున్న వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అగ్రనాయకత్వం ఆలోచనలో తప్పు ఉంటే చర్చించాల్సింది పోయి.. గుడ్డిగా అనుసరిస్తారా? అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడమే వైకాపా పనిగా పెట్టుకుంది. రాష్ట్రంలో వైకాపా ఉన్మాదం.. ఉగ్రవాదం కంటే ప్రమాదకరంగా మారింది. వైకాపా హయాంలో అరాచక పాలన సాగింది. ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. అభివృద్ధి కంటే.. విధ్వంసానికి ప్రాధాన్యత ఇచ్చిందని మండిపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తూ, ఆర్థికంగా దివాలా తీయించారు. మహిళలపై అసభ్యకర పోస్టులు పెడుతూ పైశాచిక ఆనందం పొందారు. మహిళలపై దాడులు జరుగుతున్నా, ఫిర్యాదులు అందుతున్నా ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం వారి బాధ్యతా రాహిత్యానికి పరాకాష్ట. వైసీపీ అరాచకాలను భరించలేక ప్రజలు విసిగిపోయి మార్పు కోరుకున్నారు.

# యూపిలో కార్మికుల కనీస వేతనంపై 3వేలు పెంపు

## కార్మికుల ఆందోళన నేపథ్యంలో ప్రభుత్వం నిర్ణయం

ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కార్మికుల కనీస వేతనాలను రూ.3వేలు వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. కనీస వేతనం పెంచాలంటూ నోయిడా , ఘజియాబాద్‌లోని కార్మికులు చేపట్టిన నిరసనలు హింసాత్మకంగా మారిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది. నోయిడా, ఘజియాబాద్‌లలోని నైపుణ్యం లేని కార్మికుల నెలవారీ వేతనాలు రూ.11,313 నుంచి రూ.13,690కి పెంచింది. ఇవి ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయని వెల్లడించింది. ఇతర రంగాల కార్మికులకు కూడా వేతనాలు పెంచుతున్నట్లు పేర్కొంది. అయితే, మున్సిపల్ కార్పొరేషన్లు, జిల్లాల్లో ఈ వేతన పెంపు వేరువేరుగా ఉంటుందని స్పష్టంచేసింది. ఇది తాత్కాలిక నిర్ణయం మాత్రమేనని.. వేతన మండలి సమగ్ర సమీక్ష తర్వాత దీనిపై పూర్తి నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించింది. నోయిడాలో మంగళవారం కూడా ఆందోళనలు చెలరేగాయి. తక్కువ వేతనాలకు వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్న కార్మికులు, పోలీసుల మధ్య ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో కొందరు రాళ్ల దాడికి పాల్పడ్డారు. రంగంలోకి దిగిన పోలీసులు నిరసనకారులను చెదరగొట్టి ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయించారు. వేతనాలు పెంచాలంటూ సోమవారం నోయిడాలో వేల మంది కార్మికులు ఆందోళన చేపట్టారు. కొంతసేపటికే అవి హింసాత్మకంగా మారాయి. పోలీసుల పైకి రాళ్లు రువ్వడంతో సహా కార్లు తగలబెట్టడం, రహదారులను దిగ్బంధించడం వంటివి చోటుచేసుకున్నాయి. పరిశ్రమలోని సీసీటీవీ దృశ్యాల ఆధారంగా హింసాత్మక ఘటలనకు పాల్పడిన 300 మందికి పైగా నిరసనకారులను పోలీసులు అరెస్టు చేశారు. మరో 100 మందిని విచారణ కోసం అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. కాగా.. ఇక్కడ ఇటీవల పాకిస్థాన్ ఉగ్రవాదులతో సంబంధాలున్నాయనే ఆరోపణలతో కొందరు వ్యక్తుల అరెస్టులు జరిగాయి. ఈ క్రమంలో తాజా ఘర్షణల్లో పాక్ ప్రమేయం ఉందేమోనన్న కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నామని ఉత్తరప్రదేశ్ కార్మికశాఖ మంత్రి అనిల్ రాజ్‌భర్ పేర్కొన్నారు.

# నోయిడా అల్లర్ల వెనక పాక్ హస్తం

**– అల్లర్లకు పాల్పడ్డ 300 మంది కార్మికుల అరెస్టు**
**– యూపి కార్మిక శాఖ మంత్రి అనిల్ రాజ్‌భర్ వెల్లడి**

నోయిడాలోని పలు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలకు పాల్పడిన 300 మంది కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు. మరో 100 మందిని విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకున్నారు. వేతనాల పెంపు, 8 గంటల పని కోసం సోమవారం కార్మికులు చేపట్టిన నిరసన హింసాత్మకంగా మారింది. నోయిడాలోని ఫేజ్-2, సెక్టార్ 60, సెక్టార్ 62, సెక్టార్ 84 సహా పలు ప్రాంతాల్లో కార్మికులు ఆందోళనకు దిగారు. పలు వాహనాలను తగులపెట్టి.. భద్రతా సిబ్బందిపై రాళ్లు రువ్వారు. జాతీయ రహదారి -9 సహా పలు రోడ్లను దిగ్బంధించారు. దీంతో నోయిడా- ఢిల్లీ సరిహద్దుల్లో తీవ్ర ట్రాఫిక్ సమస్య తలెత్తింది. నిరసనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువులు సైతం ప్రయోగించారు. అయితే, కార్మికుల హింసాత్మక ఘటనలపై ఉత్తర ప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి అనిల్ రాజ్‌భర్ స్పందించారు. దాడిని పక్కా ప్రణాళిక ప్రకారం చేసిన హింసగా అభివర్ణించారు. పాకిస్థాన్ ఉగ్రవాదులతో సంబంధాలున్నాయనే ఆరోపణలపై ఇటీవల నోయిడా, మీరట్‌లలో నలుగురు అనుమానితులు అరెస్టయిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. నిన్నటి దాడికి పాకిస్థాన్‌తో సంబంధం ఉందేమోనని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఆ కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నారని పేర్కొన్నారు. అస్థిరతను సృష్టించే ఉద్దేశంతోనే ఈ ఘటన జరిగి ఉండొచ్చని ప్రాథమిక విచారణలో తేలిందని మంత్రి రాజ్‌భర్ చెప్పారు. రాష్ట్రంలో అస్థిరతను సృష్టించేందుకు దేశ వ్యతిరేక శక్తులు ప్రయత్నిస్తున్నాయని మంత్రి ఆరోపించారు. ముజఫర్‌నగర్‌లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కార్యక్రమానికి అంతరాయం కలిగించే కుట్రలో భాగంగానే ఈ అల్లర్లు జరిగి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. కార్మికులు ప్రశాంతంగా ఉండాలని, రెచ్చగొట్టే చర్యలకు, తప్పుడు సమాచారానికి ప్రభావితం కాకూడదని విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యలు వినేందుకు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన హామీ ఇచ్చారు. మరోవైపు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఉన్నతాధికారులు నోయిడాకు చేరుకుని కార్మికులతో సంప్రదింపులు జరుపుతున్నారని మంత్రి రాజ్ భర్ తెలిపారు.

# ఎపి సీట్ల పెంపుతో ఉత్తరాదికే మేలు

**– దక్షిణాది ప్రభావం తగ్గడం ఖాయం**
**– సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్**

మహిళా రిజర్వేషన్ చట్టానికి సవరణల కోసం కేంద్రం ఏర్పాటు చేయనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాలపై సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్ స్పందించారు. ఈ సవరణలతో దక్షిణ భారత దేశం కంటే ఉత్తర భారత దేశానికి ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాలకు 63 నుంచి 65 లోకసభస్థానాలు పెరిగితే, ఉత్తరాది రాష్ట్రాలకు కనిష్టంగా 200కు పైగా సీట్లు పెరుగుతాయని, దీంతో జాతీయ రాజకీయాల్లో ఉత్తరాది రాష్ట్రాల ప్రభావం గణనీయంగా పెరుగుతుందని అన్నారు. దక్షిణాది రాష్ట్రాల ప్రభావం గణనీయంగా తగ్గుతుందని చెప్పారు. లోక్‌సభ సీట్లను 543 నుంచి 816 స్థానాలకు పెంచే లక్ష్యంతో రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టడానికి ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను కేంద్రం ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. ఈ విషయంలో ముందునుంచి తమిళనాడు, కేరళ, తెలంగాణ రాష్ట్రాలు నిరసిస్తున్నాయి. దక్షిణాదిపై కుట్రగా అభివర్ణిస్తున్నాయి.

# ఇంకా అజ్ఞాతంలో కేవలం నలుగురు మావోయిస్టులు

**– గణపతి, సంతోష్,రత్నాబాయి, వార్త శేఖర్**
**– తెలంగాణ పోలీస్ శాఖ వెల్లడి**

తెలంగాణాకి చెందిన నలుగురు మావోయిస్టులు మాత్రమే ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని రాష్ట్ర పోలీస్ శాఖ వెల్లడించింది. కేంద్ర కమిటీ సభ్యులు ముప్పాళ్ల లక్ష్మణ రావు అలియస్ గణపతి, పసునూరి అలియాస్ నరహరి అలియాస్ సంతోష్, స్టేట్ కమిటీ సభ్యులు జడే రత్నాబాయి అలియాస్ సుజాత, వార్త శేఖర్ అలియాస్ మంగు ఉన్నారని పోలీస్ శాఖ వివరించింది.సాయుధ పోరాటం విరమించి.. జనజీవన స్రవంతిలో కలవాలంటూ ఇప్పటికే మావోయిస్టులకు డీజీపీ పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే. తెలంగాణా ప్రభుత్వ లొంగుబాటుతోపాటు పునరావాస విధానం ద్వారా లభించే ప్రయోజనాలు పొందాలను మావోయిస్టులకు పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసిన విషయం విదితమే.మరోవైపు సోమవారం కాంకేర్ జిల్లాలో భద్రతా బలగాల కూంబింగ్ సందర్భంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఎల్ఓసీ కమాండర్ రూపీ రెడ్డి అలియాస్ రంగబోయిన భాగ్య (46) మరణించారు. సిద్ధిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ధర్మారం ఆమె స్వస్థలం. రెండు దశాబ్దాలుగా ఆమె అజ్ఞాతంలో ఉంటున్నారు.మూడు రాష్టాల్లో మోస్ట్ వాంటెడ్‌గా రూపీ రెడ్డి ఉన్నారు. ఆమెపై రూ. 5 లక్షల రివార్డు ఉంది. ఆమె మృతదేహానికి ఇప్పటికే పోస్ట్‌మార్టం పూర్తయింది. మంగళవారం సాయంత్రం ఈ మృతదేహం ఆమె స్వగ్రామానికి చేరుకోనుంది. బుధవారం రూపీ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

# నీతి తప్పుతున్న వైద్యం .. సుప్రీం కోర్టు అక్షింతలు

■ **ఆరోగ్య బీమా డబ్బులకొరకు అనారోగ్య ప్రాక్టీస్**

**బోయిని సత్యనారాయణ, అడ్వకేట్**

వైద్యం వ్యాపారమయ్యిందన్న ఆరోపణలు కలవరపెడుతున్నాయి. ప్రభుత్వం కల్పించిన ఆరోగ్య బీమా డబ్బుల కొరకు ప్రైవేట్ ఆసుపత్రులు అమానవీయ పద్ధతులకు ఒడిగడుతున్నాయి.ప్రాణం పోసే డాక్టర్లకు కూడా నైతిక బాధ్యతలు ఉన్నాయి. భారత చట్టాలు అనైతిక ప్రాక్టీస్ కి కూడా హద్దులు విధించాయి. అనైతిక ప్రాక్టీస్ చేసే డాక్టర్లకు శిక్షలు కూడా ఉన్నాయి.

•• Indian Medical Council (Professional Conduct, Etiquette, and Ethics) Regulations, 2002 ••
* under the Indian Medical Council Act, 1956•

ఆందోళనలో అయోమయంలో ఆసుపత్రులకు వచ్చే పేషంట్లను భయభ్రాంతులకు గురిచేసి, ప్రభుత్వము కల్పించిన ఆరోగ్య భీమా ను సొమ్ము చేసుకోవడానికి అనైతిక పద్ధతులను ఉపయోగించిన కేసు ఒక్కటే సుప్రీంకోర్టుకు చేరింది.

■ **స్టేట్ ఆఫ్ గుజరాత్ vs ప్రశాంత్ ప్రకాష్ వజీరానీ**

**కేసు నెం.: ఎస్.ఎల్.పి (క్రిమినల్) నెం. 2133/2026 లో..సుప్రీం కోర్ట్ ధర్మాసనం జస్టిస్ జె.కె. మహేశ్వరి మరియు జస్టిస్ అతుల్ ఎస్. చందుర్కర్ వెలువరించిన తీర్పులో వేదన హెచ్చరిక మిళితమైన తీరు వైద్య రంగం పై ప్రజా చర్చను లేవదీసింది**

ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన (PMJAY)




కింద ఒక ప్రైవేట్ ఆసుపత్రికి రీయింబర్స్‌మెంట్లు పొందేందుకు ఆరోగ్యవంతులపై యాంజియోప్లాస్టీ ప్రక్రియలు నిర్వహించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఒక కార్డియాలజిస్ట్‌కు మంజూరు చేసిన బెయిల్‌ను రద్దు చేయడానికి జస్టిస్ జె.కె. మహేశ్వరి, జస్టిస్ అతుల్ ఎస్. చందుర్కర్‌లతో కూడిన సుప్రీం కోర్టు డివిజన్ బెంచ్ సోమవారం నిరాకరించింది.

■ **ప్రశాంత్ ప్రకాష్ వజీరానీ ఇప్పటికే విచారణకు ముందు కస్టడీలో సుమారు ఒక సంవత్సరం గడిపారని పేర్కొంటూ, అతని బెయిల్‌ను రద్దు చేయాలన్న గుజరాత్ ప్రభుత్వ అభ్యర్థనను బెంచ్ తిరస్కరించింది**

■ **రాష్ట్రం తరఫున హాజరైన స్టాండింగ్ కౌన్సిల్ స్వాతి గిల్దియాల్, ఇద్దరు వ్యక్తులు మరణించారని మరియు వజీరానీ ప్రధాన నిందితుడని నొక్కి చెబుతూ, ఆరోపణల తీవ్రతను పరిగణనలోకి తీసుకోవాలని కోర్టును కోరారు.**

■ **ఈ వాదనలకు స్పందిస్తూ, జస్టిస్ మహేశ్వరి**




**ఇలా వ్యాఖ్యానించారు, "ఇప్పుడు మనం అతన్ని వెళ్ళనిద్దాం... అతను ఒక డాక్టర్, ఒక కార్డియాలజిస్ట్, వారిని వారి సేవ చేసుకోనివ్వండి... మీరు ఒక కన్ను వేసి ఉంచవచ్చు. అతను ఏదైనా చేస్తుంటే, మీరు చర్యలు తీసుకోవచ్చు**

అని హెచ్చరికతో కూడిన మానవత్వ కోణాన్ని అని తమ తీర్పులో చెప్పారు.

ప్రతివాది తరఫున సీనియర్ న్యాయవాది రంజిత్ కుమార్ వాదించారు. విచారణ సందర్భంగా, జస్టిస్ మహేశ్వరి అతడిని, "మీరెందుకు ఇదంతా చేస్తున్నారు? మీరు ఒక కార్డియాలజిస్ట్ కదా" అని కూడా ప్రశ్నించారు . ఈ విషయాన్ని తేల్చి చెబుతూ, వజీరానీ విచారణకు సహకరించాలని ధర్మాసనం ఆదేశించింది. ఒకవేళ అతను ఇలాంటి మరో నేరంలో గానీ లేదా ఇతర క్రిమినల్ కార్యకలాపాలలో గానీ ప్రమేయం ఉన్నట్లు తేలితే, బెయిల్‌ను రద్దు చేయమని కోరేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అవకాశం కల్పించినట్లు కూడా తెలిపింది.

■ **2024 నవంబర్ 10న ఖ్యాతి ఆసుపత్రి ఆధ్వర్యంలో బోరిసానా గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరంతో ఈ ప్రాసిక్యూషన్ కేసు మొదలైంది. ఈ శిబిరంలో 89 మందిని పరీక్షించారు. వారిలో పంతొమ్మిది మందిని అదనపు పరీక్షల కోసం ఆసుపత్రికి పంపించారు. వీరిలో ఏడుగురికి యాంజియోప్లాస్టీ విధానాలు చేయించుకోమని సలహా ఇవ్వగా, వారిలో ఇద్దరు తర్వాత మరణించారు. అహ్మదాబాద్‌లోని సోలా సివిల్ ఆసుపత్రి ఇన్‌చార్జ్ సీడీఎంఓ-కమ్-సివిల్ సర్జన్ ఈ ఎఫ్ఐఆర్‌ను దాఖలు చేశారు.**

అధికారుల ఆరోపణల ప్రకారం, ఆ కార్డియాలజిస్ట్ ఏడుగురు రోగులకు యాంజియోప్లాస్టీ చేశారు---వారిలో కొందరికి వైద్య అవసరం లేదా సమ్మతి లేకుండానే ఈ శస్త్రచికిత్సలు చేశారని---మరియు ఈ ప్రక్రియల అనంతరం తలెత్తిన సమస్యల కారణంగా ఇద్దరు మరణించారు. చట్టవిరుద్ధమైన ఆర్థిక ప్రయోజనం కోసం పీఎంజేఏవై (PMJAY) పథకాన్ని దుర్వినియోగం చేయడానికి ఈ ప్రక్రియలు నిర్వహించారని దర్యాప్తు అధికారులు పేర్కొంటున్నారు.

■ **అతనిపై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 105 (హత్యకు సమానం కాని నేరపూరిత నరహత్య), 110 (దైవహత్యకు యత్నం), 336(2) (నకిలీ పత్రాలు సృష్టించడం), 340(2) (నకిలీ పత్రాలు లేదా ఎలక్ట్రానిక్ రికార్డులను అసలైనవిగా ఉపయోగించడం), 318 (మోసం), మరియు 61 (నేరపూరిత కుట్ర) సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.**

■ **2025 మే నెలలో, గుజరాత్ హైకోర్టు ఏకసభ్య న్యాయమూర్తి, అందుబాటులో ఉన్న సాక్ష్యాధారాలు "బలమైన ప్రాథమిక" కేసును వెల్లడిస్తున్నాయని పేర్కొంటూ అతనికి బెయిల్‌ను నిరాకరించారు. ఈ విషయం వైద్య నిర్లక్ష్యానికి మించిందని, PMJAY పథకం కింద ప్రభుత్వం నుండి "మరింత డబ్బు సంపాదించడానికి" జరిగిన వ్యవస్థీకృత ప్రయత్నాన్ని ఇది ప్రతిబింబిస్తోందన్న ప్రాసిక్యూషన్ వాదనను కూడా హైకోర్టు అంగీకరించింది.**

వజీరానీ ఆ తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించారు, కానీ మళ్లీ హైకోర్టును ఆశ్రయించేందుకు అనుమతి తీసుకుని ఆ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు. అనంతరం ఆయన హైకోర్టులో వరుసగా బెయిల్ పిటిషన్‌ను దాఖలు చేయగా, డిసెంబర్‌లో జారీ చేసిన ఉత్తర్వు ద్వారా అది అనుమతించబడింది. ప్రస్తుత విచారణలో ప్రభుత్వం ఆ ఉత్తర్వును సవాలు చేసింది.
ఇది కేవలం ఒక కేసు కాదు..కేవలం ఒక తీర్పు కాదు.

■ **డబ్బు కొరకు రోగులను సృష్టిస్తున్న వైద్యుల అమానవీయ చికిత్సను లోకానికి పట్టి చూపుతున్నది ఈ కేసు,సుప్రీం తీర్పు**

స్వీయ కట్టుబాట్లు,నైతికత లోపించిన వైద్యం సమాజానికి ఒక ప్రమాదకర జబ్బుగా మారుతున్నది.అనైతిక వైద్యానికి కూడా చికిత్స అవసరమన్న అభిప్రాయం అందరిలో మెదులుతున్నది.

# అమిత్ షా చెప్పిందే జరిగింది

**శివ ప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్**
కేంద్ర హోం శాఖ మంత్రి, బీజేపీ అగ్రనాయకుడు అమిత్ షా.. ఇచ్చిన మాట.. ఆరు మాసాలు కూడా తిరక్కుండానే వాస్తవంకానుంది.దేశ హోం మంత్రి అయిన షా అంతటి నేత మాటిస్తే.. అది నెరవేరకపోవడం.. ఏముంటుందన్న ప్రశ్న వస్తుంది. కానీ, ఆయన మాటిచ్చింది.. ఆషామాషీ మాట కాదు.

■ **అప్పటికే ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఉండగా.. మరో నాయకుడిని అదే సీటులో కూర్చోబెడతానని మాటివ్వడం,నిలబెట్టుకోవడం షా కే చెల్లిందని అంటున్నారు**

అదే.. బీహార్. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో అమిత్ షా బహిరంగ వేదికపై బీజేపీకి చెందిన కీలక యువ నాయకుడికి మాట ఇచ్చారు.

■ **"ఇప్పుడు మాట ఇస్తున్నా.. త్వరలోనే సమ్రాట్ "అతి పెద్ద పదవి"ని చేపట్టడం ఖాయం" అని షా వ్యాఖ్యానించారు**




రాష్ట్రంలో అతి పెద్ద పదవి ఏముంది? అంటే.. అది సీఎం పదవే!. అయితే.. వాస్తవానికి అప్పటికే బీహార్ తదుపరి ముఖ్యమంత్రిగా సిట్టింగ్ సీఎం నితీష్ కుమార్‌ను ప్రకటించారు.
ఇదే విషయంపై మీడియా వెంటనే షాను ప్రశ్నించింది."తదుపరి ముఖ్యమంత్రిగా నితీష్ కుమార్‌ను ప్రధాన మంత్రిగా ప్రకటించే అవకాశం లేదు కదా! మీరు ఇప్పుడు సమ్రాట్ చౌదరిని ఎలా ప్రకటిస్తున్నారు. ఇది ఎలా సాధ్యం?" అని ప్రశ్నించింది.

■ **దీనికి షా.. చిరునవ్వులు చిందిస్తూ.. ఏదైనా జరగొచ్చు. మీరే చూస్తారు. ముందు విజయం దక్కించుకుంటాం.. అది చూడండి**

అని సమాధానం ఇచ్చారు. ఇక, ఆ తర్వాత.. రాష్ట్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్ డీయే సర్కారు కొలువుదీరింది. నితీష్ ముఖ్యమంత్రి అయ్యారు.
అమిత్ షా చేసిన కామెంట్లను అందరూ మరిచిపోయారు. కానీ, కట్ చేస్తే.. ఆరు మాసాలు కూడా తిరక్కుండానే అమిత్‌షా చెప్పింది నిజమైంది. బీహార్ ముఖ్యమంత్రిగా ఉన్న నితీష్ రాజ్యసభకు ప్రమోట్ అయ్యారు. తన సీఎం పదవికి రాజీనామా చేశారు. మంగళవారం తన మంత్రివర్గాన్ని కూడా రద్దు చేసుకున్నారు. ఇక, తదుపరి ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరి పేరును పార్టీ అధిష్టానం దాదాపు ఖరారు చేసింది.
ఫలితంగా..

■ **షా ఇచ్చిన మాట ఆరు మాసాల్లోనే నిజమైందంటూ బీజేపీ నాయకులు పోస్టులు పెడుతున్నారు.ప్రత్యర్థులు ఆశ్చర్య పోతున్నారు**

# ఆర్జీ 1లో ఘనంగా డాక్టర్ బాబాసాహేబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఏప్రిల్ 14:**
డాక్టర్ బాబాసాహేబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని సింగరేణి అర్జీ.1 యాజమాన్యం ఆధ్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా అర్జీ .1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్, ఆర్జి 1 ఏరియా సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్, యస్.సి, యస్.టి ఎంప్లాయిస్ వేల్ఫేర్ అసోషియోషన్స్ నాయకులు హాజరయి ముందుగా గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుండి జిఎం కార్యాలయం వరకు కళాకారులు, డిజేతో భారి ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా జియం కార్యలయ ఆవరణలో గల డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ముఖ్య అతిథులు, యస్.సి, యస్.టి, బిసి సంఘం సభ్యులు, ఉద్యోగ్యులు వివిధ శాఖల ఉన్నతాధికారులు పూల మాలలు వేసి నివాళులు అర్పించి జెండా ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సభావేదిక వద్ద అంబేద్కర్ ఆశయ సాదన కొరకు వ్యక్తులు ఉపన్యాసాలు చేసారు. ఈ సందర్భంగా బారి కేకును కోసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భముగా వివిధ పాటశాలల విధ్యర్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను పంపిణి చేసారు. ఈ కార్యక్రమాన్ని



పురస్కరించుకుని సింగరేణి సాంస్కృతిక కళాకారులు, సేవా సభ్యుల నృత్యాలు, గీతాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భమును పురస్కరించుకుని అర్జీ .1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్ మాట్లాడుతూ డా.బి.ఆర్ అంబేద్కర్ తన జీవిత ఆశయ సాధనలో చిన్నప్పటి నుండి ఎంతో వివక్షకు గురయి అంగ్లేయుల పాలనలో ఉన్నత విద్యను అభ్యసించి మన బావి తరాల భవిష్యత్తు కొరకు తిరుగులేని భారత రాజ్యంగాన్ని రచించి ప్రపంచ దేశాలకే ఆదర్శప్రాయంగా నిలిచారని తెలిపారు. భారత దేశంలోని వివిధ మతాలు, వర్గాలు, కుల వ్యవస్థలు చిన్న పెద్ద అనే తార తమ్యం లేకుండా దేశ ప్రజలందరు సమఖ్యంగా, ఐఖ్యతతో ఉండి దేశానికి, రాష్ట్రానికి మరియు సింగరేణి సంస్థకు అదర్శంగా ఉండాలన్నారు. ఎన్నో సంవత్సరములుగా అణగారిన వర్గాలకు అశజ్యోతీగా రాజ్యంగాన్ని వ్రాసి దానిని అమలు చేసిన గొప్ప మహానీయుడని ప్రపంచ దేశాలు వారిని స్ఫూర్తిగా తీసుకొనుచున్నవని తెలిపారు. ఈ సందర్భంగా డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆర్జీ.1 ఏరియాలోని జి.డి.కే 1,3, 2, 2ఏ, ఓసి- 5, ఓసీ, 11 ఇంక్లైన్ అన్ని గనులు మరియు డిపార్ట్ మెంట్స్ లలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమములో జిఎం డి.లలిత్ కుమార్, డి.అనిత లలిత్ కుమార్ ప్రెసిడెంట్, ఆర్జీ రీజియన్ క్వాలిటి జియం సుజోయ్ మజుందర్, రంగు శ్రీను, బ్రాంచి సెక్రటరీ, ఏఐటియుసి (గుర్తింపు యూనియన్), కె.చంద్ర శేఖర్: యస్.ఓ టు జియం, ప్రోగ్రామ్ కన్వీనర్, ఎం.రవీందర్ రెడ్డి పర్సనల్ మేనేజర్, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్, కోలా మల్లేష్, సిఎంఓఏఐ ఆర్జీ 1 దొంత వెంకటేశ్వర్లు, ఎస్సీ ఉద్యోగుల అనుసంధాన అధికారి డాక్టర్ కారమ్ పద్మ, ఎస్టీ ఉద్యోగుల అనుసంధాన అధికారి చిలుక శ్రీనివాస్, బీసీ ఉద్యోగుల అసోసియేషన్ అడ్వైజర్, జనగామ నర్సయ్య, వైస్ ప్రెసిడెంట్, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆర్జీ 1 ఆరెపల్లి హరీష్ వైస్ ప్రెసిడెంట్, ఎస్సీ, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్థుల సంఘం, .జైపాల్ జాదవ్ ప్రెసిడెంట్, ఎస్టీ సంక్షేమ సంఘం, బానోత్ ప్రవీణ్ వైస్ ప్రెసిడెంట్, సంక్షేమ సంఘం సభ్యులు, సీనియర్ పి.ఓ హనుమంత రావు, పెద్ద ఎత్తున ఉద్యోగులు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పేరులో ఏమున్నది పెన్నిధి? పేరులోనే ఉన్నది పెన్నిధి..

■ **టిఆర్ఎస్ బ్రాండ్ కోసం పెనుగులాట**

■ **గజెల్లి రాజేంద్రప్రసాద్, సోషల్ అనలిస్ట్**




తెలంగాణ రాజకీయాల్లో ఒకప్పుడు తిరుగులేని శక్తిగా వెలిగిన గులాబీ గూటిలో ఇప్పుడు ఆసక్తికరమైన ఆధిపత్య పోరు మొదలైంది. కేసీఆర్ రాజకీయ వారసత్వం కోసం, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర సమితి అనే బ్రాండ్ నేమ్ కోసం కేటీఆర్, కవితల మధ్య పోటీ తీవ్రతరమవుతోంది.పార్టీని బీఆర్ఎస్‌గా మార్చడం వల్లే తెలంగాణ అస్తిత్వాన్ని కోల్పోయామని, గ్రాఫ్ పడిపోయిందని పార్టీ శ్రేణుల్లో ఉన్న అభిప్రాయాన్ని, నమ్మకాన్ని కేటీఆర్ బలపరిచారు. మనం మళ్లీ టీఆర్ఎస్ కావాలి అని ఆయన తాజాగా చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే బీఆర్ఎస్‌ను టీఆర్ఎస్‌గా మార్చేందుకు సిద్ధమైపోయినట్టు కనిపిస్తోంది.టీఆర్ఎస్ పేరు ఇప్పుడు ఖాళీగా ఉంది అంటూ కవిత చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.అన్న కంటే ముందే ఆ పేరును దక్కించుకుని, మహిళా సెంటిమెంట్‌తో తన రాజకీయ భవిష్యత్తును పునర్నిర్మించుకోవాలన్నది కవిత ప్లాన్‌గా తెలుస్తోంది.
ఇదిలా ఉంటే అన్నాచెల్లి ఇద్దరు కూడా పోటాపోటీగా పాదయాత్రలకు సిద్ధమవ్వడం మరో కీలక పరిణామం.కేటీఆర్ పార్టీ కేడర్‌ను ఉత్తేజితం చేయాలని చూస్తుంటే, కవిత ప్రజల్లో ఉంటూ తన ఇమేజ్‌ను ప్రక్షాళన చేసుకోవాలని ఆశిస్తున్నారు.

■ **ఒకే కుటుంబం నుంచి ఇద్దరు నేతలు ఒకే బ్రాండ్ కోసం, ఒకే తరహా కార్యాచరణతో ముందుకు రావడం పార్టీ ఓటు బ్యాంకులో చీలిక తెస్తుందా?**

లేదా ఎవరు టీఆర్ఎస్ బ్రాండ్ ఇమేజ్ దక్కించుకుని పైచేయి సాధిస్తారు అన్నది తెలంగాణ రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠగా మారింది.

■ **తెలంగాణ ప్రజల గుండెల్లో బలంగా నాటుకుపోయిన టీఆర్ఎస్ అనే పేరు ఇప్పుడు ఒక రాజకీయ ఆస్తిగా మారింది. ఈ ఆస్తిని దక్కించుకున్న వారే కేసీఆర్ అసలైన వారసుడిగా ముద్ర వేయించుకుంటారనడంలో ఎలాంటి డౌట్లు లేవు**

■ **జాతీయ రాజకీయాల మోజులో తెలంగాణను దూరం చేసుకున్నామని బీఆర్ఎస్ అగ్ర నాయకత్వం ఇప్పుడు తీరిగ్గా బాధపడుతోంది**

అందుకే కేటీఆర్ తన నాయకత్వంలోనే టీఆర్ఎస్ పునర్వైభవం రావాలని ఆయన వ్యూహరచన చేస్తున్నారు.టీఆర్ఎస్ బ్రాండ్‌ను ఒక ఆయుధంగా మలచుకోవాలని కవిత చూస్తున్నారు.పాత పేరుతో, కొత్త అజెండాతో ప్రజల్లోకి వెళ్లి తెలంగాణ సెంటిమెంట్‌ను తిరిగి తనవైపు తిప్పుకోవాలని ఆమె కృతనిశ్చయంతో ఉన్నారు. మరి ఈ పోరులో ఎవరిది పైచేయి అవుతుందో ? చూడాలి.

కరపత్రం తెలుగు దిన పత్రిక
బుధవారం ఏప్రిల్ 15, 2026

# కొత్తపల్లి, ధర్మారం లో అంబేద్కర్ జయంతి వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ పాల్గొనడం

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట -- ఏప్రిల్ 14**
జమ్మికుంట పట్టణ పరిధిలోని కొత్తపల్లి, ధర్మారం ప్రాంతాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా, న్యాయ కోవిదుడిగా, గొప్ప రాజనీతిజ్ఞుడిగా దేశానికి అపూర్వ సేవలు అందించిన మహానుభావుడని కొనియాడారు. సమాజంలో అంటరానితనం, వివక్షలను నిర్మూలించేందుకు ఆయన జీవితాంతం పోరాడిన గొప్ప సంఘసంస్కర్త అని అన్నారు. అంబేద్కర్ చూపిన మార్గం ప్రజాస్వామ్యానికి ప్రాణస్వరూపమని, ఆయన ఆలోచనలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. భారతదేశ ప్రతిష్ఠను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత నాయకుడిగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్లు పోలు బిక్షపతి, పోల్నేని వేణు, కోలకానీ రాజు, పోల్నేని అజయ్, బత్తుల లక్ష్మణ్, గుర్రం పరశురామ్, చింతల శ్రీనివాస్, కుతటి తిరుపతి, బొద్దుల రవీందర్, పొడేటి రామస్వామి, దేశిని కోటి, వీరేశలింగం అంజన్న తదితరులు పాల్గొన్నారు.





# 11వ డివిజన్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఏప్రిల్ 14:**
డాక్టర్ బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్, అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమాని గోదావరిఖని 11వ డివిజన్ సంజయ్ నగర్ లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ కారంగుల రమ్య. విజయ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన చేతుల మీదుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ముఖ్య అతిది దాసరి విజయ్ కి బస్తి వాసులు సాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బస్తి వాసులు జీడి కుమార్, అడ్డూరి రాములు, మారపెల్లి రవికుమార్, బూడిద రమేష్, చల్లూరి లక్ష్మీనారాయణ, వేల్పుల రవీందర్, రేణికుంట్ల శివశంకర్, సిరికొండ సది, లంక సదయ్య, గడ్డం శంకర్, గడ్డం శ్రీనివాస్, పులిపాక రవికుమార్, కొర్రి రవి, ఆరెపెల్లి నెల్సన్, చేరాలు, బుర్రి సది, కాసిపేట స్వామి, మాట్ల శంకర్, పులిపాక రవీందర్, లంక పోషం కలువల కొమురయ్య, 11వ డివిజన్ బస్తి వాసులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బీఎంఎస్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఏప్రిల్ 14:**
భారతీయ జనతా పార్టీ 8వ కాలనీ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక బీఎంఎస్ కార్యాలయంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు అంబేద్కర్ అని, అణగారిన వర్గాల హక్కుల కోసం, విద్యతో సమాజాన్ని మార్చాలని పిలుపునిచ్చిన నాయకుడన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన మహనీయులు అన్నారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరిస్తూ సమానత్వ సమాజ నిర్మాణానికి ముందుకు సాగాలన్నారు. భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షుడు ఆకుల శశికుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు మాజీ జిల్లా కార్యదర్శి మూకిరి రాజు, మండల ప్రధాన కార్యదర్శి ఆకుల కుమార్ గౌడ్, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు బద్రి దేవేందర్, లింగం నాయక్, గంధం శంకర్, యువ మోర్చా మండల అధ్యక్షుడు ఐలవేని అనిల్ కుమార్, మహిళా నాయకురాలు మీనుగు మనోహర, ఆకుల అఖిల్ గౌడ్, మిరాల రాజు, దినేష్, డప్పు కుమార్ లు హిందూ వాహిని నాయకులు మంద సాయి ప్రణీత్, రామంచ శ్రావణ్ పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయ స్ఫూర్తిని కొనసాగిద్దాం..

**– టీబీజీకేస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి**



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఏప్రిల్ 14:**
అంబేద్కర్ ఆశయ స్ఫూర్తిని కొనసాగిద్దామని టీబీజీకేస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు గోదావరిఖని టీబీజీకేస్ కేంద్ర కార్యాలయంలో ఘనంగా 135వ జయంతి నిర్వహించారు. సందర్భంగా అధ్యక్షులు రాజిరెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగం అనుసరిస్తు ప్రజలు జీవన విధానం కొనసాగిస్తున్నారని, బడుగు బలహీన వర్గాలకు అంబేద్కర్ రాజ్యాంగం మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని, సింగరేణిలో కూడా అనేక హక్కులు అంబేద్కర్ రాజ్యాంగం స్ఫూర్తితో కేసీఆర్ సింగరేణి ఉద్యోగులకు అనేక హక్కులు సాధించి పెట్టారని పేర్కొన్నారు. ఆర్జీ వన్ ఉపాధ్యక్షులు వడ్డపల్లి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య, పర్లపల్లి రవి, జావిద్ పాషా, చెల్పూరి సతీష్, పొలాడే శ్రీనివాసరావు, చల్లా రవీందర్ రెడ్డి, దూట శేషగిరి, కోండ్ర అంజయ్య,
జనగామ మల్లేష్, రోడ్డ సంపత్, పులిపాక శంకర్, సాయి చరణ్, పల్లె సురేందర్, మీస రాజు, దిడ్డి లక్ష్మణ్ మురళి, అప్సర్ పాష, రెహమాన్, నరేష్ పటేల్, మహేందర్ రెడ్డి, నూతి రాజకుమార్, భాస్కర్, కళాధర్ రెడ్డి, ఆరిఫ్ సలీం, టిప్పు సుల్తాన్, సునిల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు చెందిన ముగ్గురు మున్నూరు కాపు కౌన్సిలర్లకు ఘన సన్మానం

- **మున్నూరు కాపు కుల బాంధవులు**

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఏప్రిల్ 14**
ఇటీవల కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ కౌన్సిల్‌లో ఘన విజయం సాధించిన మున్నూరు కాపు కౌన్సిలర్లు పొనగంటి రాము పటేల్, పొనగంటి విష్ణు వర్ధన్ పటేల్, కొలకాని రాజకుమారి--రాజు పటేల్ దంపతులను కరీంనగర్ మంకమ్మ తోట మున్నూరు కాపు సంఘ అధ్యక్షుడు మరియు హుజురాబాద్ నియోజకవర్గ మున్నూరు కాపు ఇంచార్జ్ ముప్పిడి సునీల్ పటేల్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఘ నాయకులు, ప్రజల ఆశీస్సులతో గెలుపొందిన కౌన్సిలర్లు ప్రజలకు నిస్వార్థ సేవ





చేయాలని, అభివృద్ధి పనుల్లో ముందుండాలని ఆకాంక్షించారు. మున్సిపల్ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మున్నూరు కాపు సమాజ ప్రతిష్ఠను మరింత పెంచేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.
మున్నూరు కాపు కౌన్సిలర్ల విజయంతో సమాజానికి గౌరవం పెరిగిందని, ఇది మరింత మంది యువతకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో సమాజ ఐక్యతతో మరిన్ని విజయాలు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కూరగాయల తిరుపతి పటేల్, పొనగంటి కొమరయ్య పటేల్, నరాల హరికృష్ణ పటేల్‌తో పాటు పలువురు సంఘ నాయకులు, కుల బాంధవులు, యువత, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో కొనసాగి, పరస్పర అభినందనలు, శుభాకాంక్షలతో ముగిసింది.

# రవాణా శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**కరపత్రం ప్రతినిధి జ్యోతి నగర్(రామగుండం), ఏప్రిల్ 14:**

రామగుండం ఎన్టిపిసి లోని రవాణా శాఖ యూనిట్ కార్యాలయంలో డ్రైవర్లకు, వాహనదారులకు మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వాహన తనిఖీ అధికారి కె.సంతోష్ రెడ్డి, సహాయ అధికారి ప్రదీప్ సాగర్ పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ప్రభుత్వం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి వాహనానికి అవసరమైన పత్రాలు కలిగి ఉండాలని, మద్యం సేవించి లేదా మొబైల్ వినియోగిస్తూ వాహనం నడపరాదని సూచించారు. తనిఖీలలో మద్యం సేవించి వాహనం నడిపితే లైసెన్స్ సస్పెండ్ చేయబడుతుందని తెలిపారు. 18 సంవత్సరాల వయస్సు నిండని వారు వాహనాలు నడపరాదని, నడిపితే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. జాతీయ రహదారులపై వేగ పరిమితులను పాటించాలని, రవాణా వాహనాలు పరిమిత లోడుతోనే ప్రయాణించాలని సూచించారు.



పోలీస్, రవాణా శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నప్పటికీ ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వామ్యులై నిబంధనలు పాటించాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వెనుక కూర్చునేవారు కూడా హెల్మెట్ వినియోగించాలని సూచించారు. కారులో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ ధరించడం తప్పనిసరి అని తెలిపారు. పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లరాదని, వాహనం నడిపే సమయంలో మొబైల్ వినియోగించరాదని వివరించారు. గతంలో రహదారులు సరిగా లేకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని భావించేవారని, ప్రస్తుతం రహదారులు మెరుగ్గా ఉన్నప్పటికీ ప్రమాదాలు, మరణాల సంఖ్య పెరుగుతోందని తెలిపారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని.. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, వేగ పరిమితి పాటించడం అత్యవసరమని తెలిపారు. రహదారి భద్రత పోలీస్ శాఖకే పరిమితం కాదని, ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు నాణ్యమైన హెల్మెట్, స్ట్రాప్ వినియోగం, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ ధరించడం పర్యవేక్షిస్తాయని తెలిపారు. బైక్‌పై వెనుక కూర్చునేవారు కూడా హెల్మెట్ ధరించాలని, పిల్లలను స్కూల్‌కు తీసుకెళ్లేటప్పుడు కూడా హెల్మెట్ తప్పనిసరి చేయాలని సూచించారు. ప్రమాదం క్షణాల్లోనే జరుగుతుందని, అందువల్ల హెల్మెట్ లేకుండా, సీట్‌బెల్ట్ లేకుండా, రాంగ్ డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవింగ్, అధిక వేగంతో ప్రయాణం చేయరాదన్నారు. ఆటో డ్రైవర్లు స్కూల్ పిల్లలను తీసుకెళ్లేటప్పుడు వారు తల్లిదండ్రుల ఆశలని గుర్తుంచుకోవాలని సూచించారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ పాటిస్తూ, ఎడమ వైపు నుంచి ఓవర్‌టేకింగ్ చేయకూడదని తెలిపారు. ఉప రహదారుల నుంచి ప్రధాన రహదారులపైకి వస్తున్నప్పుడు జాగ్రత్తగా ఎడమ, కుడి వైపుల చూసి రావాలని సూచించారు. రహదారి భద్రతా నియమాలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ రఘువీర్, డాక్టర్ సృజన, నర్సింగ్ ఆఫీసర్లు రవి, రజిత.. ఆటో, లారీ డ్రైవర్లకు, వాహనదారులకు కంటి పరీక్షలు, వైద్య పరీక్షలు చేశారు.

# బోగంపాడు గ్రామంలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహణ

## ఉద్యమకారుల హక్కుల సాధనకు అంబేద్కర్ మార్గమే దారి: ఎక్కటి సంజీవరెడ్డి

**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట ఏప్రిల్ 14**
ఇల్లందకుంట మండలం బోగంపాడు గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఎక్కటి సంజీవరెడ్డి, డాక్టర్ అంబేద్కర్ ప్రపంచవ్యాప్తంగా జ్ఞానాన్ని సంపాదించి, ఆ జ్ఞానాన్ని భారతదేశ అభివృద్ధికి అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలతో భారత రాజ్యాంగాన్ని రూపొందించి దేశ ప్రజలకు సమాన హక్కులు కల్పించిన మహోన్నత



నాయకుడని పేర్కొన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో రాజ్యాంగం కీలక పాత్ర పోషిస్తోందని, ప్రజాస్వామ్య పరిరక్షణలో అంబేద్కర్ ఆలోచనలు ఎల్లప్పుడూ మార్గదర్శకమని అన్నారు. అలాగే తెలంగాణ ఉద్యమకారుల హక్కులను సాధించుకునే దిశగా అంబేద్కర్ సిద్ధాంతాలను అనుసరించడం ఎంతో అవసరమని, ఉద్యమకారులు ఐక్యంగా ముందుకు సాగితే తమ హామీలను ఖచ్చితంగా సాధించగలరని ఆయన పిలుపునిచ్చారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో సమానత్వం నెలకొల్పేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏలేటి నిర్మల రఘుపతి రెడ్డి, ఉప సర్పంచ్ ఇంద్రారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రా భూమిరెడ్డి, కుంటా శ్రీనివాస్ రెడ్డి, చంద్రారెడ్డి, అడ్లూరి మహేందర్, ప్రభాకర్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొని అంబేద్కర్ ఆశయాలను స్మరించుకున్నారు. కార్యక్రమం చివరలో అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సంకల్పం వ్యక్తం చేశారు.

# ఓసీపీ -1 బేస్ వర్క్ షాప్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని ఏప్రిల్ 14:**
మహనీయుల జయంతి ఉత్సవాలలో భాగంగా రామగుండం-3 ఏరియా ఓసీపీ -1 బేస్ వర్క్ షాప్ లో భారత రత్న నవభారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దళితరత్న అవార్డ్ గ్రహీత ఎస్సీ - ఎస్టీ సీనియర్ నాయకులు రేనికుంట శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రాజెక్ట్ అధికారి ప్రవీణ్ వి ఫ్యాటింగ్ హాజరు కాగా, గౌరవ అతిథులుగా ప్రాజెక్టు ఇంజనీర్ ఏ.ఉదయ్ భాస్కర్, ప్రాజెక్ట్ కాలరీ మేనేజర్ రావుల పాపయ్య, ప్రాజెక్ట్ అధికారులు సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కోక సాయి కుమార్, బేస్ వర్క్ షాప్ ఇన్చార్జి హెచ్ వోడి శ్రీనివాస్, ఇంజనీర్ రఘు కుమార్, జూనియర్ ఇంజనీర్ రాసపల్లి రాజేందర్, కార్మిక నాయకులు ఐఎన్టీయూసీ నుండి అంబేద్కర్ అవార్డు గ్రహీత



జక్కుల దామోదర్ రావు, ఏఐటియుసి నుండి నాన్ ఆపరేషన్ పిట్ సెక్రటరీ అనుమట్ల శ్రీనివాస్, టీబీజీకేఎస్ పిట్ కార్యదర్శి భోగం పూర్ణాకర్, క్రెడిట్ సొసైటీ డైరెక్టర్ ఇరుగురాల శ్రీనివాస్, సీఐటీయూ నాయకులు చిప్పకుర్తి అరవింద్, వర్క్ ఇన్స్పెక్టర్ ఫోర్ మెన్ వెంకట్రాజం, ఎస్సీ - ఎస్టీ సంఘం నాయకులు బొంకూరి సుధాకర్, బచ్చ ప్రవీణ్, గుండెటి శ్రీనివాస్, నాయిని రవి, అక్కపాక శివ, అరికిల్ల నర్సయ్య, పరమేశ్వర్, సొల్లు బాపు, అరికిల్ల సంజీవయ్యా ఎస్టీ కేంద్ర నాయకులు బి.వెంకటయ్య, తుంగపిండి నారాయణ, రేడపాక రాజమల్లు, మిడవేణి మల్లేశం, మామిడిపెల్లి లక్ష్మయ, శ్రీధరీ శ్రీనివాస్, సాల్వడి శ్రీనివాస్, మానస, కాంట్రాక్ట్ కార్మిక నాయకులు మదాసు చిన్న లింగయ్య, గోసిక లింగయ్య, కుక్క వర ప్రసాద్, కాదసి శ్రవణ్ కుమార్, హాజరు కాగా ప్రాజెక్ట్ నుండి జూనియర్ ఇంజనీర్ గా పదోన్నతి పై వెళ్తున్న రాసపల్లి రాజేందర్ ను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. అదేవిధంగా ఈ సంవత్సరం పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులు డంపర్ సెక్షన్ నుండి బచ్చ ప్రవీణ్, ఎలెక్ట్రిక్ సెక్షన్ నుండి అరికిల్ల సంజీవయ్యాని గణంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బేస్ వర్క్ షాప్ కార్మికులు కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్కృతిక కార్యక్రమాలు జనగామ రాజనర్స్ బృందం వారి ఆధ్వర్యంలో అందరిని అలరించాయి.

# శ్రీశైలంలో భారీగా మద్యం పట్టివేత ఐదురుగు మహిళల అరెస్ట్

శ్రీశైలంలో ఐదుగురు మహిళల వద్ద భారీగా మద్యం పట్టుబడింది. మద్య సీసాలను పోలీసులు సీజ్ చేసి ముద్దాయిలను అరెస్టు చేశారు. శ్రీశైల పుణ్యక్షేత్రంలో మంగళవారం ఉదయం తొమ్మిది గంటల సమయంలో ఆత్మకూరు డిఎస్పీ ఉత్తర్వుల మేరకు శ్రీశైలం సిఐ గంగనాథ్ బాబు ఆధ్వర్యంలో ఎస్సై సుబ్బారెడ్డి, సిబ్బంది కలిసి శ్రీశైలం పరిసర ప్రాంతాలైన రామయ్య టర్నింగ్, టోల్గేట్, టూరిస్ట్ బస్టాండ్లో ఐదుగురు మహిళల ముద్దాయిల వద్ద ఉన్న 24 లీటర్ల సారాయి, 314 డీపీఎల్ 180 ఎం.ఎల్ బాటిల్స్ ను సీజ్ చేసి ఐదుగురు ముద్దాయిలను అరెస్టు చేశారు. వారిని ఆత్మకూరు కోర్టుకు తరలించారు. ఈ సందర్భంగా శ్రీశైలం సీఐ గంగనాద బాబు మాట్లాడుతూ . శ్రీశైలం పవిత్ర క్షేత్రంలో దేవాదాయ చట్టానికి విరుద్ధంగా అమ్మడం నిషేధం అన్నారు. శ్రీశైలంలో మాంసము, బీడీ, సిగరెట్లు అమ్మిన ఎంతటి వారిపైనా అయిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పుణ్యక్షేత్రంలో ఇలాంటి నిషిద్ధ మైన వాటిపై చాలా కఠినంగా వ్యవహరిస్తామని, అవసరమైతే పీడి యాక్ట్ పెట్టి జైలుకు పంపిస్తామన్నారు. పట్టుబడినవారు ఆత్మకూరు నుండి మద్యం తెచ్చుకొని శ్రీశైలంలో అమ్ముతున్నట్టు తెలిపారు. ఆత్మకూరు నుండి (4) ఆదిలక్ష్మి, అశ్విని, హేమలత, మంగమ్మ, సుశీలమ్మ దోర్నాల నుండి ఒక మహిళ ఉన్నారని తెలిపారు.